# డీపీఎస్, పల్లవి స్కూల్స్ ప్రభంజనం

**సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన స్టూడెంట్స్**

**అన్ని స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు**

**విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

**ప్రతిభా పురస్కారాలు అందజేసిన మాజీ జేడీ లక్ష్మీనారాయణ**

**డీపీఎస్, పల్లవి విద్యాసంస్థల సీఈవో మల్క యశస్వి అభినందనలు.**




**హైదరాబాద్, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):** విద్యా ప్రమాణాల్లో మేటిగా నిలుస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ మరో అద్భుత మైలురాయిని దాటాయి. తాజాగా వెలువడిన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో పల్లవి, డీపీఎస్ విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయ పరంపరను కొనసాగించారు. 237 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా స్కోర్ చేశారు. 716 మంది స్టూడెంట్స్ 90 శాతానికి పైగా స్కోర్ చేశారు.1582 మంది విద్యార్థులు 80 శాతం స్కోర్ సాధించారు. 98 శాతం విద్యార్థులు 60 శాతానికి పైగా స్కోర్ చేయడం విశేషం. కాగా ప్రతిభ చాటిన విద్యార్థులకు సోమవారం బాగ్ లింగంపల్లిలోని టీజీవి స్ఆర్టీసీ కళ్యాణ మండపం ఆడిటోరియంలో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, డీపీఎస్, పల్లవి గ్రూప్ విద్యాసంస్థల ఛైర్మన్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, డీపీఎస్, పల్లవి విద్యాసంస్థల సీఈవో మల్క యశస్వి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వి వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంచి పౌరులుగా ఎదగాలి. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలి. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి. డీపీఎస్, పల్లవి విద్యాసంస్థలను నేను చాలా సంవత్సరాల నుంచి దగ్గరగా గమనిస్తున్నాను. విద్యా ప్రమాణాల్లో మేటిగా నిలుస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి. మార్కులతోపాటు జ్ఞానం, శీలం ముఖ్యమైనవని,



విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని.. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.ఇటీవల వెలువడిన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో డీపీఎస్, పల్లవి విద్యాసంస్థల విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం. సుమారు 300 మందికి పైగా విద్యార్థులు 95 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణులై సరికొత్త రికార్డు సృష్టించడం వెనుక విద్యార్థుల నిరంతర శ్రమ, టీచర్ల సమర్థవంతమైన బోధన, తల్లిదండ్రుల కృషి ఉంది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా డీపీఎస్, పల్లవి విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని మల్క కొమరయ్య, తెలిపారు.సీబీఎస్ఈ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు. విద్యార్థులు సాధించిన ఈ విజయం అందరికీ గర్వకారణం.100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, ఇంత పెద్ద సంఖ్యలో స్టూడెంట్స్ టాపర్లు రావడం మా విద్యాసంస్థల క్వాలిటీ ఎడ్యుకేషన్ కు నిదర్శనం. మా విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారన్న విశ్వాసం మాకుంది అని మల్క యశస్వి అన్నారు.

